W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

10-3-2025






## ధర్మారంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం


**చర్ల, మహా:** 151 బెటాలియన్ కమాండెంట్ రాజీవ్ మార్గదర్శకత్వంలో ధర్మవరం గ్రామంలోని స్కూల్ పారా మరియు పటేల్ పారాలలో మరియు జి/151 ద్వారా ధర్మవరం గ్రామంలోని సర్పంచ్ పారాలో ఉచిత వైద్య శిబిరం మరియు సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు.

## సింగరేణి శైలో బంకర్ కాలుష్యంతో మరో ప్రాణం బలి

నెల రోజులుగా నిరసన తెలుపుతున్న

స్పందించని సింగరేణి అధికారులు

ప్రజా క్షేమం పట్టని ప్రభుత్వాలు







# ఖమ్మం జిల్లా ప్రగతిపై కీలక సమీక్ష

**డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి పొంగులేటి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కోమటిరెడ్డి ఆధ్వర్యంలో ప్రగతి చర్చ**

- బడ్జెట్ ప్రతిపాదనలు, జిల్లా సమస్యలపై చర్చ
- అసెంబ్లీ సమావేశాల ముందు ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతల సమీక్ష
- ప్రజా సమస్యలపై సమగ్ర కార్యచరణపై మంత్రుల చర్చ
- అభివృద్ధి, సంక్షేమంపై ఎమ్మెల్యేలు, ఎంపీలతో భేటీ
- ఖమ్మం జిల్లాలో పెండింగ్ సమస్యల పరిష్కారంపై దృష్టి



**ఖమ్మం, మహా:** ఈ నెల 12నుంచి ప్రారంభమయ్యే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలను ముందుగా దృష్టిలో ఉంచుకుని, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతలతో రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆదివారం హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో జరిగిన ఈ భేటీలో జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి ప్రాజెక్టులు, ప్రజా సమస్యలు, సంక్షేమ పథకాల అమలుపై సుదీర్ఘంగా చర్చించారు.

## హైవే పనుల్లో నత్తనడక..!

- ఖమ్మం - విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే
- మూడో ప్యాకేజీ పనుల ప్రారంభంలో జాప్యం
- భూ సేకరణ పూర్తయినా మొదలుకాని పనులు
- హైవే పనుల్లో జాప్యంతో వ్యాపార, వాణిజ్య రంగాలకు దెబ్బ



# హైవే పనుల్లో నత్తనడక..!

## ఖమ్మం - విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే..

### మూడో ప్యాకేజీ పనుల ప్రారంభంలో జాప్యం

### భూ సేకరణ పూర్తయినా మొదలుకాని పనులు..



**ఖమ్మం - మహా:** తెలుగు రాష్ట్రాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆత్మగౌరవంగా భావించిన ఖమ్మం - విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే, ఇప్పటికీ పూర్తికాకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. విజయవాడ - నాగపూర్ ఎకనమిక్ కారిడార్‌లో భాగంగా రూపొందిన ఈ భారీ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం 10 ప్యాకేజీలుగా విభజించి చేపడుతున్నప్పటికీ, తెలంగాణా- ఏపి ప్రాంతాల్లో 89.43 కిలోమీటర్ల మేర నిర్మాణం జరగాల్సి ఉంది. అయితే, ఈ హైవే మూడు ప్రధాన ప్యాకేజీలుగా విభజించగా, ప్యాకేజీ-1, 2 పనులు వేగంగా సాగుతున్నా, మూడో ప్యాకేజీ నిర్మాణం ఇప్పటికీ మొదలు కాకపోవడం వల్ల మొత్తం ప్రాజెక్టు ఆలస్యమవుతోంది. ఈ హైవే పూర్తయితే రాష్ట్రాల మధ్య రవాణా వ్యవస్థ మెరుగుపడటంతోపాటు, పారిశ్రామిక, వ్యాపార రంగాలకు నూతన ఊపొస్తుంది. కానీ భూ సేకరణ, అనుమతుల సమస్యలు, పాలనాపరమైన జాప్యాలు ఈ ప్రాజెక్టును నిలిపివేశాయి. గత ప్రభుత్వ హయాంలో భూముల సేకరణలో తీవ్రంగా జాప్యం చోటుచేసుకోగా, ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం భూ సేకరణను 90 శాతం పూర్తిచేసినా, అసలు పనులు ప్రారంభం కావడంలో జాప్యం కొనసాగుతూనే ఉంది.

#### హైవే పనుల్లో క్రీం పెయిన్ మార్గం తో ప్రగతికి బ్రేకులు?

ఈ ప్రాజెక్టును క్రీం పెయిన్ హైవేగా అభివృద్ధి చేయాలని ప్రణాళికలు సిద్ధమయ్యాయి. కానీ వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా మారింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా సాఫ్ట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ఎక్స్‌ప్రెస్‌వే సెక్యూరిటీ సిస్టమ్, హై స్పీడ్ టోల్ మేనేజ్‌మెంట్ వంటి ఆధునిక సాంకేతికతలు ప్రవేశపెట్టాలని కేంద్రం భావించినా, ప్రాథమిక నిర్మాణ పనులే నత్తనడకన సాగడం ఆశ్చర్యకరం.

#### మూడు ప్యాకేజీల్లో పురోగతి ఏమిటి?

ఖమ్మం జిల్లా వి.వెంకటాయపాలెం నుంచి బ్రాహ్మణపల్లి వరకు 30 కిలోమీటర్ల మేర మొదటి ప్యాకేజీ పనులు దినేష్ చంద్ర అగర్వాల్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.747 కోట్లకు దక్కించుకుని వేగంగా పూర్తిచేస్తోంది. రెండో ప్యాకేజీలో ఖమ్మం జిల్లా బ్రాహ్మణపల్లి నుంచి రెమెడిచర్ల వరకు 30 కిలోమీటర్ల మేర మేఘా ఇన్‌ఫ్రా సంస్థ చేపట్టిన పనులు కూడా తుదిదశకు చేరుకున్నాయి. అయితే, మూడో ప్యాకేజీ %-% ఖమ్మం జిల్లా రెమెడిచర్ల నుంచి ఎన్టీఆర్ జిల్లా జక్కంపూడి వరకు 30 కిలోమీటర్ల మేర పనులు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడం మిగిలిన పనులపై ప్రభావం చూపుతోంది. ఈ దశ పూర్తికావాలంటే ఎన్టీఆర్ జిల్లాలో భూ సేకరణ పూర్తిగా జరగాల్సి ఉంది. అయితే, మొత్తం 243.67 ఎకరాల భూమి అవసరమైతే, కేవలం 30 ఎకరాల భూమి మాత్రమే సేకరించగలిగారు. గత ప్రభుత్వ హయాంలో భూ సేకరణ ఆలస్యమైనప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం 90% భూమిని సేకరించినా, నిర్మాణ పనుల ప్రారంభానికి అనేక అనుమతులు పెండింగులోనే ఉన్నాయి.

#### ఆర్థిక, పారిశ్రామిక రంగంపై ప్రభావం

ఈ హైవే పూర్తికాకపోవడంతో వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రెండు రాష్ట్రాల్లో పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేసేందుకు ఈ హైవే కీలకంగా మారతుందని ఆశించినా, ఇప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడం ఆశలు గందరగోళంలో పడేలా చేసింది. వాణిజ్య వ్యాపారాలు: ఈ హైవే వల్ల ముడిసరుకు సరఫరా వేగవంతం అవుతుందని ఆశించిన వ్యాపార వర్గాలు, ఆలస్యం వల్ల నష్టపోతున్నాయి. పరిశ్రమలు: హైవే నిర్మాణం ఆలస్యం కావడం వల్ల పరిశ్రమలకు అవసరమైన రవాణా సదుపాయాలు లేనట్లే అవుతోంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ: ఈ హైవే ద్వారా వాణిజ్యం, టూరిజం, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయని భావించినా, ఇప్పటి వరకు సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపిస్తోంది.

## ఖమ్మంలో చావా సినిమా ప్రత్యేక ప్రదర్శన



**ఖమ్మం టౌన్, మార్చ్ 9, మహా:** ఖమ్మం పట్టణంలోని వినోద థియేటర్‌లో శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన "చావా" సినిమా ప్రత్యేక ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు దేవకి వాసుదేవరావు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవకి వాసుదేవరావు మాట్లాడుతూ, యువత తప్పనిసరిగా ఈ సినిమాను చూడాలని, నాటి గొప్ప యోధుల త్యాగాలను గుర్తుంచుకోవాలని సూచించారు. శంభాజీ మహారాజ్ ధర్మ రక్షణ కోసం చేసిన పోరాటం, మొగలుల నిర్బంధంలో కూడా వీరత్వాన్ని ప్రదర్శించిన ఘన చరిత్రను ప్రతి హిందూ యువకుడు తెలుసుకోవాలని అన్నారు. నేటి హిందూ సంస్కృతి, సాంప్రదాయాలపై దాడులు జరుగుతున్నాయని, ఇలాంటి చిత్రాల ద్వారా యువత ధర్మ రక్షణపై చైతన్యం పొందాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిల్లర సినిమాలు కాకుండా చావా లాంటి చారిత్రక చిత్రాలను చూపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు, హిందూ సంఘాల ప్రతినిధులు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రభుత్వ అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.





## డిప్యూటీ సీఎం కలిసిన విద్యుత్ శాఖ అధికారి

**ఖమ్మం - మహా:** ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ నూతన అధికారి ఇనుగుర్తి శ్రీనివాసాచారి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, జిల్లాలో విద్యుత్ సరఫరా పరిస్థితి, ప్రస్తుత ప్రాజెక్టుల పురోగతి, భవిష్యత్తు ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి , ఇప్పటికే గుర్తించిన సోలార్ విలేజెస్ ప్రాజెక్టులపై సర్వే పూర్తిచేసి వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశించారు. అదనంగా, ఖమ్మం జిల్లాలో ఇప్పటికే మంజూరైన 33/11 కె.వి. సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, రాబోయే ఆర్థిక సంవత్సరానికి కొత్త సబ్‌స్టేషన్ల మంజూరి పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), వైరా ఎం. శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు. ఖమ్మం జిల్లాలో విద్యుత్ అభివృద్ధికి ఈ సమీక్ష సమావేశం కీలకంగా నిలుస్తుందని అధికారులు భావిస్తున్నారు.

## ఎల్ఆర్ఎస్‌పై అవగాహన సమావేశం

**ఖమ్మం, మార్చి -9, మహా:** స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశానుసారం ఎల్.ఆర్.ఎస్. ను అనుసరించి రిజిస్ట్రేషన్ లకు సంబంధించిన విధివిధానాలపై అవగాహనకు సోమవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా రిజిస్ట్రార్ ఎం. రవీందర్ రావు ఆదివారం తెలిపారు. ఇట్టి సమావేశం సోమవారం ఉదయం 9.00 గంటల నుండి చేపడుతున్నట్లు, ఇట్టి సమావేశంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వెంచర్ల యజమానులు, ప్లాట్ల యజమానులు, దస్తావేజు లేఖరులు హాజరుకావాలని జిల్లా రిజిస్ట్రార్ అన్నారు. ఈ సమావేశంలో రిజిస్ట్రేషన్ శాఖకు చెందిన అధికారులు పాల్గొని ఎల్.ఆర్.ఎస్. పై పూర్తి అవగాహన కల్పిస్తారని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రిజిస్ట్రార్ పేర్కొన్నారు.

## జీళ్ళచెరువులో చిన్నారిని ఆశీర్వదించిన దయాకర్ రెడ్డి



**కూసుమంచి, మార్చి 9, మహా:** కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామానికి చెందిన అంబాల నరేష్-అనుషా దంపతుల కూమార్తే మోక్షిత అన్నప్రసాసన్న వేడుకకు రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకులు, ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వదించారు. ముందుగా జీళ్ళచెరువు గ్రామానికి వచ్చిన అతిథిలకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. నవ దంపతులకు నూతన వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో పెండ్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, మొక్క ఉపేందర్, కొండా శ్రీనివాస్ రావు, రాజేష్, కొండా మహిపాల్, కాసాని వెంకన్న, గోపగాని వీరబాబు, బెజవాడ శ్రీకాంత్, ఐతగాని వెంకన్న, ఐతగాని కిషోర్, అంబాల వీరభద్రం, అంబాల రామనాధం, గోపాలకృష్ణ, గోపి రవి తదితరులు పాల్గొన్నారు.

## రూ.3 లక్షల ఎన్వోసీ అందజేత



**నేలకొండపల్లి, మార్చి 9 మహా:** మండలం లోని గువ్వలగూడెం గ్రామానికి చెందిన షేక్ అక్బర్ శస్త్ర చికిత్స కోసం రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారస్ మేరకు మంజూరైన రూ.3 లక్షల ను మంజూరు చేశారు. ఈ మేరకు ఆదివారం క్యాంపు కార్యాలయం లో మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్రెడ్డి చేతుల మీదుగా బాధితుడు కు రూ.3 లక్షల విలువైన ఎల్వోసీ పత్రం ను అందించారు.

# మనుగడ కోసమే మావోయిస్టుల దుశ్చర్యలు



### ఆదివాసీలను భయబ్రాంతులకు గురిచేయడం హేయమైన చర్య: ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులు తమ ఉనికిని చాటుకునేందుకే దుశ్చర్యలకు పాల్పడుతున్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అమాయక ఆదివాసీ ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు.ఆదివాసీ ప్రజలు తమ జీవనం సాగించడానికి నిత్యం సంచరించే ప్రదేశాలలో మందు పాతరలను అమర్చుతూ వారు ప్రాణాలు కోల్పోయే విధంగా మూర?పు చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.మూడు రోజుల క్రితం చత్తీస్గఢ్ రాష్ట్రం,బీజాపూర్ జిల్లా, ఉసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన కుంజం పాండే తన సోదరితో కలిసి ఉట్లపల్లి అటవీ ప్రాంతంలో కట్టెల కోసం వెళ్లి తిరిగి వస్తుండగా నిషేధిత సిపిఐ మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి తీవ్ర గాయాల పాలయ్యి తన కుడి కాలును కోల్పోవడం జరిగింది.సంఘటన జరిగిన వెంటనే సమాచారం తెలుసుకున్న చర్ల పోలీసులు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి ఆమెకు వైద్య చికిత్సలు చేపించడం జరిగిందని తెలిపారు.అమాయకపు ఆదివాసీ ప్రజల పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్న మావోయిస్టుల తీరును ఎస్పీ గారు తీవ్రంగా ఖండించారు.ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి ఇలాంటి అకృత్యాలకు పాల్పడుతున్నారని అన్నారు.ఏజెన్సీ ప్రాంత ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ కృషి చేస్తుంటే, నిషేధిత మావోయిస్టులు అభివృద్ధి నిరోధకులుగా మారి అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే విధంగా చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.



గాయ పడిన ఆదివాసీ మహిళకు భద్రాచలంలో చికిత్స చేయిస్తున్న చర్ల సిఐ రాజు వర్మ

## రైతు ఉద్యమాలకు సంసిద్ధం కావాలి: కొండపర్తి




**కూసుమంచి,మార్చి 9,మహా :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వలన వ్యవసాయ రంగం దెబ్బతిని సంక్షోభంలో ఉందని, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్తి గోవిందరావు ఆరోపించారు. మండల పరిధిలోని, గైగోళ్లపల్లి గ్రామంలో జరిగిన మండల రైతు సంఘం 3 వ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత రైతు సంఘం జెండాను సీపీఐ సీనియర్ నాయకులు ధరావత్ మల్సూర్ నాయక్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు అనుకూలంగా మూడు నల్ల చట్టాలు తీసుకొచ్చి దొడ్డి దారిన అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. అనంతరం సంఘం జిల్లా నాయకులు మీడకంటి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ రంగం దెబ్బతింటే అన్ని రంగాలు మీద నష్టాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వాలు గమనించి స్వామినాథన్ సిఫార్సులు తక్షణమే అమలు చేసి రైతాంగ వ్యవసాయ రంగాన్ని కాపాడాలని కోరారు. సీపీఐ మండల మండల కార్యదర్శి భూక్యా నరసింహ మాట్లాడుతూ... వ్యవసాయ రంగం బలంగా ఉంటేనే అన్ని రంగాలు బాగా ఉంటాయని తెలిపారు. పంటలు మద్దతు గ్యారెంటీ చట్టం అమలు చేస్తే తప్ప వ్యవసాయంలో రైతు నిలబడగలుగుతాడని పేర్కొన్నారు. రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా శక్తివంతమైన ఉద్యమించాలని, పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో సాగునీరు ప్రాజెక్ట్ ప్రాధాన్యత కల్పించి పంటలకు సాగునీరు అందించే విధంగా పాలకులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

**నూతన కమిటీ ఎన్నిక**

కూసుమంచి మండలం రైతు సంఘం అధ్యక్షులుగా భూక్యా ప్రసాద్, కార్యదర్శిగా జిల్లా సైదులు తో పాటు 12 మంది కార్యవర్గ సభ్యులను మహాసభలో ఎన్నుకన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సంగబత్తుల ఉపేందర్ రెడ్డి, పిచ్చయ్య, పాండు రంగాచారి, భూక్య శ్రీకాంత్, ప్రసాద్, భూక్యా మాల్సూర్, ప్రశాంత్, వీరన్న, రాములు, మాల్సూర్ ధరవాత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఆధ్యయనోత్సవాలు

**నేలకొండపల్లి, మార్చి 9 మహా :** మండల కేంద్రంలోని శ్రీ రాజగోపాలస్వామి దేవస్థానంలో సోమవారం నుంచి వార్షిక ఆధ్యనోత్సవ సహిత, బ్రహ్మోత్స వాలను నిర్వహిస్తున్నట్లు దేవాలయం అర్చకులు ముడుంబ రామానుజాచార్యులు తెలిపారు. ఆదివారం దేవాలయం ల ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...దేవాలయంలో ఈ నెల 10 నుంచి 15 వరకు బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. 14 వ తేది రాత్రి 7 గంటలకు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ రాజగోపాలస్వామి తిరుకళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేవాలయం ఈవో కె.శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కావునా భక్తులందరూ పాల్గొని బ్రహ్మోత్సవాలను తిలకించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో దేవాలయం సిబ్బంది పాల్గొన్నారు.





# అసెంబ్లీ సమావేశాల ముందు ఉమ్మడి ఖమ్మం నేతల సమీక్ష

## ప్రజా సమస్యలపై సమగ్ర కార్యచరణపై మంత్రుల చర్చ

## అభివృద్ధి, సంక్షేమంపై ఎమ్మెల్యేలు, ఎంపీలతో భేటీ

**ఖమ్మం - మహా:** ఈ నెల 12నుంచి ప్రారంభమయ్యే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలను ముందుగా దృష్టిలో ఉంచుకుని, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతలతో రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆదివారం హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో జరిగిన ఈ భేటీలో జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి ప్రాజెక్టులు, ప్రజా సమస్యలు, సంక్షేమ పథకాల అమలుపై సుదీర్ఘంగా చర్చించారు.

### అసెంబ్లీలో ప్రస్తావించనున్న కీలక అంశాలు

ఖమ్మం జిల్లాలో జరుగుతున్న కీలక అభివృద్ధి ప్రాజెక్టుల పురోగతి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇంకా తక్షణ పరిష్కారం అవసరమైన సమస్యలపై ఈ సమావేశంలో నేతలు విశ్లేషణ జరిపారు. ముఖ్యంగా తాగునీటి సమస్య, రహదారుల అభివృద్ధి, వైద్య సేవల విస్తరణ, కొత్త విద్యాసంస్థల ఏర్పాటుపై చర్చించారు. జిల్లాలోని ముఖ్యమైన సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, రైతులకు అందాల్సిన రుణ మాఫీ, పెట్టుబడి సహాయం తదితర అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు సన్నాహాలు చేశారు.

### ప్రభుత్వానికి ప్రజా అవసరాలపై నివేదిక

ఈ భేటీ ద్వారా జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా గుర్తించి, వాటికి పరిష్కార మార్గాలను ప్రతిపాదించారు. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని నిర్ణయించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగంపై మరింత ఒత్తిడి తీసుకురావాలని, అసెంబ్లీ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ముందు స్పష్టమైన వాదనలు వినిపించాలని మంత్రులు సూచించారు.

ఈ సందర్భంగా, జిల్లాలోని ప్రధానమైన అభివృద్ధి ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష జరిపారు. జిల్లాకు మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం మరింత దృష్టి పెట్టాలని, కొత్త రహదారులు, వంతెనలు, ఆసుపత్రులు, స్కూళ్లు, కాలేజీల నిర్మాణానికి నిధుల కేటాయింపుపై చర్చించారు. ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టులు పూర్తికావడానికి అవసరమైన నిధులను త్వరితగతిన మంజూరు చేయించాలని నేతలు కోరారు.

### ప్రజాస్వామ్యంలో అసెంబ్లీ వేదిక ప్రభావం

అసెంబ్లీ సమావేశాల్లో జిల్లాకు సంబంధించిన సమస్యలను గట్టిగా ప్రస్తావించి, ప్రజల తరఫున సమర్థంగా వాదించాల్సిన అవసరముందని నేతలు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వానికి ప్రజా సంక్షేమం పట్ల ఉన్న కట్టుబాటును స్పష్టంగా తెలియజేసేలా నిత్యావసర సమస్యలపై చర్చ జరగాలన్నారు. ముఖ్యంగా రైతుల సంక్షేమం, ఉపాధి అవకాశాల పెంపు, యువతకు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలపై ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. ఈ సమావేశం ద్వారా అసెంబ్లీ సమావేశాలకు ముందు ఖమ్మం జిల్లా నేతలు సమగ్ర కార్యాచరణ రూపొందించుకున్నారు. రాబోయే సమావేశాల్లో ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా సమర్థవంతమైన వాదనలు వినిపించేలా వ్యూహరచనకు ఈ భేటీ ఉపయోగపడనుంది.

# భారత రాష్ట్ర సమితి డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

**చింతకాని, (మహా):** మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో భారత రాష్ట్ర సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య మాట్లాడుతూ ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు త్వరలో ఉన్నాయని, సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ పూర్తిగా ఆ విఫలమైందని, సంక్షేమ పథకాల అమలు కొరకు ప్రజా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. పార్టీ బలోపేతానికి రానున్న కాలంలో స్థానిక కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భారత రాష్ట్ర సమితి మండల కార్యదర్శి బొడ్డు వెంకట్రామయ్య, హన్మంతరావు, మండల నాయకులు మర్రి ప్రకాష్, వేముల నరసయ్య, గురజాల హనుమంతరావు, గడ్డం శ్రీను, కాళంగిడేవిడ్, షేక్ జావీద్, చలమయ్య,షేక్ మదార్, పాల్గొన్నారు.



# పనికిరాక బీఎస్ఎన్ఎల్ టవర్

**అశ్వారావుపేట, మార్చి 9, మహా:** అశ్వారావుపేట మండలంలోని దురదపాడు గ్రామంలో బీఎస్ఎన్ఎల్ టవర్ ఉన్నా మొబైల్ సిగ్నల్ సమస్యను పరిష్కరించలేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టవర్ ఏర్పాటైనప్పటికీ గత కొంతకాలంగా సిగ్నల్ లభించకపోవడం గ్రామ ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తోంది.



సిగ్నల్ సమస్య వల్ల అత్యవసర సమయంలోనూ ఫోన్ కాల్స్ చేయలేని పరిస్థితి నెలకొంది. ఇంటర్నెట్ సేవలు పూర్తిగా నిలిచిపోవడంతో విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులు, ఉద్యోగార్థులు తమ పనులను కొనసాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు మార్కెట్ ధరకానుక అనుసరించి వ్యాపారం చేసుకునే వీలుకూడా లేకపోవడంతో నిరాశ వ్యక్తం చేస్తున్నారు. అధికారులను అనేకసార్లు సంప్రదించినా స్పందన లేకపోవడంతో గ్రామస్తులు ఆందోళనకు దిగారు. త్వరలోనే ఈ సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వాధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# మావోయిస్టుల స్థావరాలపై భద్రతా బలగాలు దాడి

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** ఛత్తీస్ ఘడ్ సుక్మా జిల్లా సీనియర్ అధికారుల ఆధ్వర్యంలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో, జిల్లా పోలీసు దళం, 203 కోబ్రా కార్ప్స్, బి/వైపి/241 కార్ప్స్, సిఆర్‌పిఎఫ్ జలేర్‌గుడాల్ ఫారెస్ట్ పరిధిలోని జలేర్‌గుడాల్ అటవీ ప్రాంతంలో భారీగా కూబింగ్ చేపట్టారు.గోమ్ గూడ క్యాంపు, చింతల్నార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జలేర్‌గూడ గ్రామంలోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు, హాని కలిగించే ఉద్దేశ్యంతో,మావోయిస్టుల రహస్య స్థావరం చుట్టుపక్కల చాలా చోట్ల స్పైకులు అమర్చి, ప్రింటర్‌లను సురక్షితంగా దాచిపెట్టారు. మావోయిస్టులు రహస్యంగా డంప్ లో ఉంచిన నక్సలైట్ సామాగ్రి ప్రింటర్,ఇన్వర్టర్, ఎలక్ట్రికల్ వైర్ , కాలిక్యులేటర్. ప్రింటర్ కేబుల్,ఇన్వర్టర్ కేబుల్,రిమోట్లు,వుడెన్ స్పైక్స్ ఐరన్ స్పైక్స్ తో పాటు ఇతర సామాగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.



# రామదాసు మందిరం ను సందర్శించిన జిల్లా జడ్జి



**నేలకొండపల్లి, మార్చి 9 మహా :** కంచర్ల గోపన్న జన్మస్థలమైన రామదాసు ధ్యాన మందిరం ను ఆదివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ.రాజగోపాల్ కుటుంబ సమేతంగా సందర్శించారు. తొలుత మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామదాసు వాడిన బావిని పరిశీలించారు. ఆడిటోరియం లో రామదాసు చరిత్ర కు సంబంధించిన చిత్రా పటాలను పరిశీలించి, ఆయన చరిత్ర ను స్థానిక పూజారి సౌమిత్రి రమేష్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాచీనా దేవాలయాలైన శ్రీ ఉత్తరేశ్వరస్వామి, శ్రీ వైద్యనాధస్వామి దేవాలయాలను సందర్శించారు. అక్కడి పూజారులు పూజలు నిర్వహించారు. అదే విధంగా దక్షిణ భారతదేశంలో కెల్లా అతిపెద్దదైన బౌద్ధక్షేత్రం ను సందర్శించారు. బౌద్ధక్షేత్రం యెక్క విశిష్టత ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పర్యాటక ప్రాంతమైన బౌద్ధక్షేత్రం, ఆధ్యాత్మిక కేంద్రాలను సందర్శించటం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.




## ధర్మారంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం


**చర్ల, మహా:** 151 బెటాలియన్ కమాండెంట్ రాజీవ్ మార్గదర్శకత్వంలో ధర్మవరం గ్రామంలోని స్కూల్ పారా మరియు పటేల్ పారాలలో మరియు జి/151 ద్వారా ధర్మవరం గ్రామంలోని సర్పంచ్ పారాలో ఉచిత వైద్య శిబిరం మరియు సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. టి.వి. సోలార్ లాంతర్లు, స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్‌లు, రైటింగ్ మెటీరియల్, స్టీల్ ప్లేట్, స్టీల్ గ్లాసెస్, క్రికెట్ కిట్, టెన్నిస్ బాల్, వ్యాలీ బాల్ కిట్, ఫుట్‌బాల్, 200 లీటర్ల వాటర్ ట్యాంక్‌లు, చీరలు, లుంగీలు, టవల్, చెప్పులు, స్టీల్ పాటిలా 05 లీటర్లు, స్టీల్ భగోనా 05 లీటర్లు, డెగ్చా, సైకిళ్లు, హ్యాండిల్‌తో ఫావ్డా, హ్యాండిల్‌తో గైంతి, దుప్పట్లు పంపిణీ చేశారు.అనంతరం గ్రామంలో డాక్టర్ దుష్యంత్ మిహిర్ కైసర్, ఎంఓ, ఎఫ్‌హెచ్ పామెడ్ రోగులకు చికిత్స చేసి అవసరమైన మందులను ఉచితంగా అందించారు.ఏసీ తపేష్ కె. ఏసీ గోరే ప్రసాద్ లు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

## మరీదు మాధవికి నివాళులర్పించిన తెదేపా నాయకులు




**బోనకల్, మార్చి 09, మహా:** మండల పరిధిలోని ఆళ్ల పాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్త మరీదు మాధవి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. మాధవి మృతదేహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. పార్టీ జెండా కప్పి నివాళు లర్పించారు. వారి కుటుంబానికి సంతాప సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.. నివాళులర్పించిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షుడు మరీదు బరకయ్య, గ్రామ కార్యదర్శి తాళ్లూరి కోటేశ్వరరావు, రైతు విభాగం బొమ్మగాని సాంబయ్య, తాళ్లూరి పిచ్చయ్య,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## నెల నెలా వైద్య శిబిరం విజయవంతం



**నేలకొండపల్లి, మార్చి 9 మహా:** సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాద ?రరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన 27వ నెల నెలా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 158 మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ఈ వైద్య శిబిరంలో మరో 39 మందికి ఖమ్మం శరత్ మాక్స్ విజన్ వారిచే కంటి వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిబిరానికి ప్రతి నెల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలను కూడా మరింత విస్తృతంగా చేపట్టాలనే లక్ష్యంతో ప్రతి నెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య సేవలు అందించిన డాక్టర్ కొల్లి అనుదీప్ ఎండీ జనరల్ మెడిసిన్, డాక్టర్ కురెల్లి పవన్ కళ్యాణ్ ఎంబీబీఎస్ , వాలంటీర్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ సహాయ కార్యదర్శి చెరువు నరసింహారావు, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, సభ్యులు దండా సూర్యనారాయణ, ఎస్.కె జమాల్ పాషా, వాలంటీర్ సేవలు అందించినవారు. షేక్ అబ్దుల్, షేక్ అబ్దుల్ రహీం, మంకెనపల్లి నరసింహారావు, ఏలూరి కోదండ రామారావు, సామాల మల్లికార్జున్, డి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# సాహితీ సేవలకు గౌరవాభినందన

## కవయిత్రి యువశ్రీ బీరకు నారీ రత్న అవార్డు

- బీ ఉమెన్ ఎక్సలెన్స్ 2025 పురస్కారంతో మహిళా సాధికారితకు ఘనత
- సాహిత్య స్రవంతిలో చైతన్య జ్యోతి... సమాజ మార్గదర్శకురాలిగా యువశ్రీ బీర
- విద్య, సాహిత్యంలో విశిష్ట కృషికి ప్రతిష్ఠాత్మక గౌరవం
- శ్రీశ్రీ కళావేదిక "ఆమెకు వందనం" కార్యక్రమంలో ఘన సత్కారం

**ఖమ్మం - మహా:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీశ్రీ కళావేదిక నిర్వహించిన "ఆమెకు వందనం" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో విద్య, సాహిత్యం, సామాజిక సేవలో విశిష్ట ప్రతిభ కనబరిచిన మహిళలకు "నారీ రత్న" అవార్డులు అందజేశారు. ఈ పురస్కారాన్ని ఖమ్మం జిల్లా ఇందిరా నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు, సాహితీ ప్రముఖురాలు యువశ్రీ బీర అందుకోవడం విశేష గౌరవంగా నిలిచింది. శ్రీశ్రీ కళావేదిక సీఈఓ డా. కత్తిమండ ప్రతాప్ ఆమెను ఈ అవార్డుకు ఎంపిక చేశారు, మరియు జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టే లలిత ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విజయవాడలోని ఈ కార్యక్రమం మహిళా సాధికారితకు చక్కటి వేదికగా నిలిచింది. విద్యార్థుల కోసం తపస్సు %-% సమాజ మార్పుకు కవిత్వం ఉపాధ్యాయురాలిగా యువశ్రీ బీర కేవలం పాఠశాల గోడల మధ్య చదువు చెప్పే గురువుగానే కాకుండా, విద్యార్థుల్లో ఆలోచనాశీలతను రగిలించే మార్గదర్శిగా నిలుస్తున్నారు. వారి సర్వాంగ అభివృద్ధికి, నూతన దారులను చూపించే పథికగా ఆమెకు విశేష గుర్తింపు లభిస్తోంది. విద్యాబుద్ధులను బోధించడమే కాక, విద్యార్థుల్లో విలువలు, సమాజం పట్ల బాధ్యతను కల్గించేలా ఆమె చేస్తున్న కృషి ప్రశంసనీయమైనది. అంతేకాక, సామాజిక చైతన్యాన్ని తన కవిత్వంతో ప్రజల్లో ప్రసరింపజేస్తూ, అభ్యుదయ దారుల మార్గాన్ని వెలిగించే సాహితీ దీప్తి ఆమెకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. సామాజిక అంశాలపై నిష్కపట అభిప్రాయాలతో ఆమె రాసే కవితలు ప్రజల్లో కొత్త ఊపు తీసుకొస్తున్నాయి.

### సాహితీ రంగంలో విశిష్ట ముద్ర

శ్రీశ్రీ కళావేదిక జిల్లా మహిళా అధ్యక్షురాలిగా యువశ్రీ బీర సాహితీ సేవల్లో అంతర్లీనంగా పని చేస్తున్నారు. కవులను, రచయితలను ప్రోత్సహిస్తూ, సాహిత్య ప్రపంచానికి కొత్త స్ఫూర్తిని అందించడంలో ఆమె పాత్ర ఎనలేనిది. కవిసమ్మేళనాలు, సాహిత్య సమారాధనలు, రచనా శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ ఆమె సాహితీ లోకానికి నూతన ఒరవడిని తీసుకువచ్చారు. కళాకారులను, సాహితీవేత్తలను ప్రోత్సహిం చడంలో ఆమె చూపిన నిబద్ధత సాహితీ లోకానికి ఆదర్శంగా నిలుస్తోంది.

### సత్కార సభలో సన్మానం - అభినందనల వెల్లువ

ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకోవడం గౌరవంగా భావిస్తున్న యువశ్రీ బీర , తనను ఎంపిక చేసిన శ్రీశ్రీ కళావేదికకు, ముఖ్యంగా డా. కత్తిమండ ప్రతాప్ కి, జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టే లలిత కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ అవార్డును అందుకున్న సందర్భంగా పట్టణ ప్రముఖులు, సహ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆమెను ఘనంగా సత్కరించారు.





# సింగరేణి కాలుష్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం!

## నిర్లక్ష్య పాలన... ప్రజల మృతికి ప్రభుత్వమే బాధ్యుడు

- నిర్లక్ష్య పాలన... ప్రజల మృతికి ప్రభుత్వమే బాధ్యుడు
- నెల రోజులుగా నిరసనలు... స్పందించని అధికారులు
- ప్రజా ఆరోగ్యాన్ని తాకట్టుపెట్టిన యాజమాన్యం
- నిశ్చయమైన మంత్రులు- అంబేద్కర్ నగర్ కాలనీకి పునరావాసమే శాశ్వత పరిష్కారం.

**సత్తుపల్లి, మార్చి 9:మహా:** ఆలస్యమైన న్యాయం అన్యాయం అంటారు... కానీ ఇక్కడ ప్రజల ప్రాణాలు పోయాక కూడా న్యాయం కా నరావడం, అధికార వ్యవస్థలోని అనాగరికతకు నిదర్శనం! కాలుష్యం తో ఊపిరాడక, నిశ్వాసం తీయలేక మరణానికి గురవుతు న్నా పాల కులు గుండెల మసకబారలేదు. సింగరేణి శైలో బంకర్ వెలువరిస్తున్న విష వాయువులు అంబేద్కర్ నగర్ కాలనీ ప్రజలను జీవచ్ఛవాలుగా మారుస్తున్నా, ప్రభుత్వానికి పట్టింపు లేకపోవడం ఘోరం!

**కాలుష్యంలో మునిగిన ప్రాణాలు బాధ్యత వహించేది ఎవరు?**

నెల రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా... కనీస స్పందన లేకుండా ఉన్న అధికారుల తీరు అసహ్యకరం. పదేళ్లుగా కాలుష్య సమస్యపై ఆందోళనలు జరుగుతున్నా, ప్రభుత్వం నోరు మెదపకపోవడం దుర్మార్గం. మరణించిన బుర్ర తుకారం (36), పిల్లి లక్ష్మీనారాయణ (47), రామాల బుజ్జి బాబు (39)ఇవేవీ సహజ మరణాలు కావు. ఇవి ప్రభుత్వ, యాజమాన్య నిర్లక్ష్యం వల్ల జరిగిన హత్యలు!

### ప్రభుత్వం స్పందించకపోతే... సింగరేణి మూసివేత తథ్యం!

ప్రాణాలను రక్షించుకోలేని పాలకులు, ప్రజా సమస్యలపై స్పందించని మంత్రులు%ి% ఇంకా ఎందుకు పదవుల్లో? కాలనీవాసులు సింగరేణి మూసివేతకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే, సింగరేణి గేట్లు మూసి ఉద్యమాన్ని రోధించలేని స్థాయికి తీసుకెళ్లేందుకు సిద్ధమని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఈ అగ్నిపర్వతాన్ని అదుపు చేయకపోతే, రాష్ట్ర ప్రభుత్వం పతనంలోకి జారుకునే ప్రమాదం తప్పదు!

### ప్రాణాలకు రక్షణ లేదా? పాలకుల వైఫల్యం!

90 మీటర్ల దూరంలో విష వాయువులు వెదజల్లే శైలో బంకర్ నిర్మించడమే ప్రజల పాలిట శాపంగా మారింది. పురాతన ప్రజా పాలకుల వైఫల్యంనేటి ప్రభుత్వ అసమర్థత ఇవే ప్రాణనష్టం ముప్పుగా మారాయి. తక్షణమే కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుని, పునరావాసాన్ని ప్రభుత్వం ప్రకటించకపోతే ప్రజా ఉద్యమం ఉధృతరూపం దాల్చడం ఖాయం!

## భట్టి అంటే అభివృద్ధి ... అభివృద్ధి అంటే భట్టి



**మధిర, మార్చి 09, మహా:** మండల పరిధిలోని ఆత్కూరు గ్రామానికి ఎంతోకాలంగా గ్రామ ప్రజలు, వ్యవసాయ రైతులు,పిల్లి గుట్ట మీద ఉన్న వెంకటస్వామి దేవాలయంకు, వెళ్లే భక్తులు ఎదురుచూస్తున్న పిల్లిగుట్టకు వెళ్లే బిటి రోడ్డు నిర్మాణంకు 3 కోట్ల 30. లక్షల రూపాయలను మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,ఆర్థిక మరియు విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకి , మధిర మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, గ్రామ కాంగ్రెస్ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఆత్కూరు గ్రామం ఏర్పడినప్పటినుంచి, ఇప్పటివరకు ఎంతోకాలంగా ఈ బీటీ రోడ్డు నిర్మాణానికి ఎంతోమంది ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేసినప్పటికీ ఎవరు నిధులు మంజూరు చేయలేకపోయినారు, అలాంటి ప్రజల చిరకాల కోరికన భట్టి విక్రమార్క బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులుమంజూరు చేసినందుకు ఆత్కూరు గ్రామ ప్రజలు వారికి రుణపడి ఉంటారని ఆదివారం మండల కమిటీ ఆధ్వర్యంలో త్వరలో ఈ బీటీ రోడ్డుకు శంకుస్థాపన శిలాఫలకం కట్టుటకు స్థల పరిశీలన చేశారు. బైరావబొట్ల వెంకట రామ నరసయ్య బిక్కీ శ్రీను. మీనుగు వెంకటయ్య. బిక్కి రవి. భోగ్యం కృష్ణ షేక్ ప్రసండ్ మల్ల లక్ష్మారావు .అంకెరవి కంభంపాటి ఏసు పాదం గుజ్జుల వెంకటేశ్వర్లు మీకు స్వామి భద్రం పాల్గొన్నారు.

## మనవు మార్కెట్ కలసి ప్రజల్ని పీడిస్తున్నాయి

### ప్రజా పోరాటాల పెద్దన్న రవన్న

**ఖమ్మం - మహా:** దేశంలో ప్రజల్ని మనవు మార్కెట్ అనే కవల పిల్లలు కలిసి దోపిడి గురి చేస్తున్నాయని ఈ దోపిడి పీడనల కు వ్యతిరేకంగా అశేషప్రజానికం పెద్ద ఎత్తున సమరశీల పోరాటాలకు పూనుకోవాలని విద్యా పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా నాయకులు రమేష్ పట్నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రవన్న తొమ్మిదవ వర్ధంతి సభలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రజలను సంక్షేమ పథకాలకు అలవర్చి దేశ సంపదను లూటీ చేసేందుకు కార్పొరేట్ శక్తులకు పాలకులు సేవ చేస్తున్నారని. పేదలను మరింత హీనంగా మారుస్తూ సోమరిపోతులుగా చూస్తున్నారని ఆయన అన్నారు. నిజ వేతనాలు తగ్గిపోయి ధరలు మండుతూన అనేక కోట్లాదిమంది కుటుంబాలు పేదరికంలో మారిపోతుంటే మరోపక్క కార్పొరేట్ వర్గాల శత కోటీశ్వర్ల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని అన్నారు. ప్రజలకు కనీసం సౌకర్యాల కల్పన కూడా చేయటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా, వైద్యం విద్యుత్తు, సాగునీరు, తాగునీరు సేవా రంగము సంక్షేమ పథకాలు ఇవన్నీ ప్రజలకు అందించాల్సిన బాధ్యత పాలకవర్గాలపై ఉందని ఆయన అన్నారు. అనంతరం ప్రముఖ సంపాదకులు సతీష్ చందర్ మాట్లాడుతూ సమాజంలో అన్ని రంగాలను పెట్టుబడిదారీ వ్యవస్థ నియంత్రిస్తుందన్నారు. సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ నాయకుడు కేజీ రామచందర్ మాట్లాడుతూ రవన్న అతివాద, అవకాశవాదలకు వ్యతిరేకంగా అంతర్గత పోరటం జరిపి సరైన ప్రజాపంథా కోసం విప్లవోద్యమాన్ని సరైన దిశలో నడిపేందుకు అవసరమైన ఆంతరంగిక పోరాటాన్ని నడిపారని ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు చిన్న చంద్రన్న, హన్మేశ్, ఎస్ ఎల్ పద్మ, ఆవుల వెంకటేశ్వర్లు, సివైపుల్లయ్య జి రామయ్య, మనోహర్ రాజు, కల్పన, ఆవుల అశోక్, బ%శీ%దెల. వెంకన్న కే అర్జున్ రావు, మలిదు నాగేశ్వరరావు, ఝాన్సీ శిరోమణి మంగతాయి, కమ్మ కోమటి నాగేశ్వరరావు, కొల్లేటి నాగేశ్వరరావు,ఆర్ శివలింగం లాల్మియా, కే శ్రీను, ఆజాద్, గంట శ్రీను, లలిత, శోభ, వెంకటేష్, రాకేష్, కే శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
10-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# ప్రజలకోసం బి ఆర్ ఎస్ పోరాటం చేస్తుంది

**మహా భద్రాచలం:** యూరియా బస్తాల కోసం రైతులు చెప్పులు లైన్లో పెట్టే పరిస్థితులు కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చాయని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధు విమర్శించారు. ఆదివారం రావులపల్లి రాంప్రసాద్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏ గ్రామంలో కూడా 30 శాతం కు మించి రైతు ఋణ మాఫీ జరగలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం మరిచిందని, ఎందుకు పట్టం కట్టామా అని ప్రజలు తల పట్టుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులే ముఖ్య మంత్రి పేరు మర్చిపోతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంట్రాక్టులు, కమిషన్లు, ఇసుక దందాలు తప్ప అభివృద్ధి లేదని ఆరోపించారు. పింఛను పెంచుతామని అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం పింఛను పెంపు విషయాన్ని మర్చిపోయారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో గర్భిణీ మహిళలకు ఇచ్చిన కెసిఆర్ కిట్ ఇప్పుడు ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఉత్తర తెలంగాణా నీరు లేకుండా ఎండిపోతుందని, నీళ్ల కోసం మరో పోరాటం తప్పేలా లేదని అన్నారు. ప్రజల కష్టాలపై బి ఆర్ ఎస్ పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని తెలిపారు.బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా ఏప్రిల్ 27 న వరంగల్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామ కృష్ణ,ఆకోజు సునీల్ కుమార్ రేపాక పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి సోలార్ విద్యుత్ లబ్ధిదారుల ఎంపిక సర్వే ప్రక్రియ

**బోనకల్,మార్చి 09,మహా:** మండలంలోని 22గ్రామాల్లో గృహ మరియు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులందరికీ ప్రభుత్వం సోలార్ విద్యుత్ అందించే క్రమంలో భాగంగా విద్యుత్ శాఖ బృందం సోమవారం నుంచి ప్రతి గ్రామంలోనూ లబ్ధిదారుల ఎంపికపై సర్వే నిర్వహిస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ టి మనోహర్ తెలిపారు, లబ్ధిదారుల సర్వే ఎంపిక కార్యక్రమం ఆయా గ్రామాల్లో బుధవారం వరకు కొనసాగనున్నట్లు ఆయన తెలిపారు,గ్రామంలో సర్వే నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ సిబ్బందికి లబ్ధిదారులు సహకరించి,తమ వివరాలతో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయించుకోగలరని మండల విద్యుత్ శాఖ ఏఈ తెలియజేశారు.



# సామాజిక సేవా అవార్డును అందుకున్న నాగమణి

**నేలకొండపల్లి, మార్చి 9 మహా:** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని గువ్వలగూడెం కు చెందిన పారా లీగల్ వాలంటీర్ కొలిపాక నాగమణి ని సామాజిక సేవా పురస్కారం అందుకున్నారు. హైద్రాబాద్ లో శాలివాహాన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా పురస్కారాలను అందించారు. ఖమ్మం జిల్లాలో అనేక రకాలు గా పారా లీగల్ వాలంటీర్ ద్వారా సేవలు అందించారు. ఈ మేరకు ఆమె కు అవార్డు ను అందించి ఘనంగా సన్మానించారు. శాలివాహన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఇటికాల వీరయ్య మాట్లాడారు...కొలిపాక నాగమణి జిల్లాలో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఆమె స్ఫూర్తి ని మరింత గా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.




# కందాళ సుడిగాలి పర్యటన

## పలు గ్రామాల్లో నవ దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే..

## గ్రామాల్లో నవ దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే..



**కూసుమంచి, మార్చి, 9,మహా:** పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదివారం కూసుమంచి మండలం సుడిగాలి పర్యటన చేశారు.. కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన కందాళ ఉపేందర్ రెడ్డి వివాహ వేడుకల్లో హాజరై నవదంపతులను ఆశీర్వాదించారు. ఇటీవలే కొంతమంది మృతి చెందగా వారి ఇంటికి వెళ్ళి మృతులకు నివాళ్ళ అర్పించారు. కుటుంబానికి భరోసా ఇచ్చారు. అర్థిక చేయూతను అందించారు. కూసుమంచి మండలం రాజుపేట బజార్ సారెడ్డి వెంకట్ రెడ్డి- మంగమ్మ లకుమారుడు సందీప్ రెడ్డి- సుష్మితరెడ్డి ల రిసెప్షన్ కు పాలేరు మాజీ ఎమ్మెల్యే లు కందాళ ఉపేందర్ రెడ్డి, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై ఆశీర్వదించారు. రాజుపేట బజార్ ఇటీవల కాలంలో మరణించిన మోదుగు సీతమ్మ, కేతిరెడ్డి లక్ష్మయ్య, కనకం గురవయ్య, ఎర్రబోలు గురువారెడ్డి, నంది రెడ్డి కోటిరెడ్డి,మోడెపు శ్రీనివాస్,ల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే కందళ ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామం నందు భగవాన్ శ్రీ సత్య సాయి ప్రేమాలయం మొదటి వార్షికోత్సవానికి మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి హాజరైయ్యారు. పూజారులు ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు. ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ మనిషి చేసే సహాయమే ఆయనని దేవుడిగా గుర్తింపునిస్తుందని శ్రీ సత్య సాయి బాబా సేవలను కొనియాడారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, కల్లూరు గూడెం సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీసర్పంచ్, భానోత్ కిషన్ నాయక్, జక్కెపల్లి ఎర్రబోలు చంద్రారెడ్డి, మాజీ డైరెక్టర్ రమణారెడ్డి, మల్లీడి వెంకన్న, గొడుగు వెంకటేశ్వర్లు,సోషల్ మీడియా అధ్యక్షుడు వద్యా బాలకృష్ణ, కందాళ కమలాకర్ రెడ్డి, కొలిశెట్టి శ్రీనివాస్, కాసాని ఉపేందర్, పుల్లారెడ్డి, అంజిరెడ్డి, జక్కేపల్లిలో మాజీ డైరెక్టర్ కొత్త రామిరెడ్డి మాజీ ఎంపిటిసి కందుల వెంకట్ నారాయణ,మాజీ సర్పంచ్ రాయబారపు రమేష్ స్వాతి, కందాళ కమలాకర్ రెడ్డి, పగడాల వెంకట్ రెడ్డి, కొత్త లక్ష్మారెడ్డి, ఈగలపాటి గోపయ్య,రామిణి రాంరెడ్డి తుమ్మల శ్రీను, మాజీ సర్పంచ్ భూక్యా శీను, భానోత్ కిషన్ నాయక్,రాయబారపు రమేష్ ,సోషల్ మీడియా అధ్యక్షుడు వద్యా బాలకృష్ణ,కందాళ కమలాకర్ రెడ్డి,కొలిశెట్టి శ్రీనివాస్, కాసాని ఉపేందర్, పుల్లారెడ్డి,రాంరెడ్డి, కొలిశెటి శేఖర్,పుల్లయ్య, అప్పల ఉపేందర్ అంజయ్య, దొనకొండ వీరయ్య , ఆత్కూరి శ్రీను, కంపసాటి వెంకన్న,గోవిందు, అంజిరెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు



# పాస్టర్ కారు అద్దాలను ధ్వంసం చేసిన దుండగులు

**బోనకల్, మార్చి 9, మహా:** పార్కింగ్ చేసి ఉన్న వేగనార్ కారు యొక్క అద్దాలను ఆదివారం కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పెద్దబీరవల్లి గ్రామంలో దైవ సేవకుడు వాకదాని పుల్లారావు(దేవరాజ్ )బీసీ కాలనీలో చర్చి ముందు కారు పెట్టి ఆదివారం కావడంతో సంఘస్తులతో కలిసి ప్రార్ధనలో నిమగ్నమయ్యారు,ప్రార్ధన పూర్తిచేసుకు%అఝు% తరువాత కారు వద్దకు వచ్చి చూడగానే కారు యొక్క వెనక భాగంలో ఉన్న అద్దం పూర్తిగా పగలగొట్టనట్లు గమనించారు,కారు అద్దాలు కక్షపూరితంగా దుండగులు ఉద్దేశపూర్వకంగానే రాళ్లతోని కర్రలతోని పగలగొట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అద్దం విలువ సుమారు 40 వేల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు,ఈ విధమైనటువంటి దాడులను సహించేది లేదని,ఇలాంటి సంఘవిద్రోహ చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బోనకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పుల్లారావు తెలిపారు,ఘటనపై విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని సంఘస్తులు డిమాండ్ చేశారు.




# మహిళలపై హింస అరికట్టాలి

**మధిర మార్చి 9 మహా:** మహిళలపై హింసను అరికట్టాలని కోరుతూ మండల పరిధిలోని ఖమ్మంపాడు గ్రామంలో (అఖిల భారత మహిళా సంఘం) ఐద్వా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం తేజ వజ్రమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ఐద్వా మండల కార్యదర్శి గౌరరాజు ధనలక్ష్మి మాట్లాడుతూ లైంగిక వేధింపులు పని ఒత్తిడి ఆర్థిక ఇబ్బందులు పెరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన వాటిని అమలు చేయడంలో అధికార పార్టీలు చిత్తశుద్ధితో లేవని అందువల్లనే ఎలాంటి చట్టాలు వచ్చినప్పటికీ మహిళలపై హింస ఆగటం లేదని అన్నారు. సమాన పనికి సమాన వేతనం చట్టం ఉన్నప్పటికీ ఉపాధి హామీ గ్యారెంటీ ఉన్నప్పటికీ ఉపాధి లేక వలస కార్మికుల పెరుగుతున్నారని అన్నారు. మహిళలు మూఢవిశ్వాసాలతో కాకుండా శాస్త్రీయ ఆలోచన విధానంతో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బంక యసుమణిమరియు ఐద్వా నాయకురాలు మంగమ్మ నాగమణి ప్రమీల పాల్గొన్నారు.

